రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు
8125972476

క్విక్ టుడే



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక





EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 2 | సంచిక 277 | సోమవారం 30 జూన్ 2025 | వెల : 3 రూ/.. | పేజీలు - 8




## ఢిల్లీ పెద్దలకు

# తెలంగాణ ఏటీఎం

## నిజామాబాద్ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

### బీఆర్ఎస్ పోయినా.. అవినీతి మాత్రం పోలేదు

### 2026 మార్చి 30 నాటికి నక్సలిజం భూస్థాపితం చేసి తీరుతాం

### పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభం



**నిజామాద్, జూన్29 (క్విక్ టుడే న్యూస్):**
తెలంగాణలో బీఆర్ఎస్ పోయినా అవినీతి మాత్రం పోలేదని. అధికారం మారిందే తప్ప దోపిడీ తీరు మారలేదని కేంద్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, తెలంగాణను ఢిల్లీ పెద్దల ఏటీఎంగా మార్చిందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిజామాబాద్ రైతుల దశాబ్దాల కలను సాకారం చేస్తూ, ఆదివారం జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సమ్మేళనంలో ప్రసంగించిన అమిత్ షా, రైతులకు శుభవార్త చెబుతూనే, విపక్షాలపై రాజకీయ అస్త్రాలు సంధించారు. అదే వేదికపై నుంచి దేశంలోని నక్సలైట్లకు అంతిమ హెచ్చరిక జారీ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు. "ధరణి పోర్టల్, కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం వేల కోట్ల అవినీతికి పాల్పడింది. మరి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ అవినీతిపై ఎందుకు విచారణ జరపడం లేదు? ఎందుకంటే, వాళ్లూ వీళ్లూ దొందూ దొందే. బీఆర్ఎస్ అవినీతిని కాంగ్రెస్ కప్పిపుచ్చుతోంది. తెలంగాణ సొమ్మును ఢిల్లీకి తరలించే ఏటీఎంగా రేవంత్ రెడ్డి సర్కార్ పనిచేస్తోంది" అని ఆయన ఆరోపించారు. కేసీఆర్ కుటుంబ పాలన పోయి, ఇప్పుడు ఢిల్లీ కుటుంబ పాలన రాజ్యమేల ◌ుతోందని ఆయన మండిపడ్డారు. నక్సలిజంపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని అమిత్ షా తెలిపారు. 2026 మార్చి 30 నాటికి దేశంలో నక్సలిజం అనే పదాన్ని భూస్థాపితం చేసి తీరుతాం అని డెడ్‌లైన్ విధించారు. ఇకనైనా తుపాకులు పక్కనపెట్టి, హత్యలు ఆపి జనజీవన స్రవంతిలో కలవండి. లేదంటే, కఠిన చర్యలు తప్పవు అని నక్సలైట్లకు హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని ఎలాగైతే అణచివేశామో, నక్సలిజాన్ని కూడా కూకటివేళ్లతో పెకిలిస్తామని ఆయన పునరుద్ఘాటించారు. 40 ఏళ్లుగా నిజామాబాద్ రైతులు చేస్తున్న పోరాటానికి ప్రధాని మోదీ ప్రభుత్వం స్పందించిందన్నారు. ఎంపీగా గెలిస్తే పసుపు బోర్డు తెస్తానని హామీ ఇచ్చిన ధర్మపురి అర్వింద్ మాట నిల బెట్టుకున్నారని ప్రశంసించారు. ఈ బోర్డుతో పాటు, భారత్ ఆర్గానిక్, భారత్ ఎక్స్‌పోర్ట్ సంస్థలను కూడా ఇక్కడే ఏర్పాటు చేస్తున్నాం. దీంతో నిజామాబాద్ పసుపు ప్రపంచ వ్యాప్తంగా తన ఖ్యాతిని చాటుతుందని ఆయన స్పష్టం చేశారు. రైతుల ఆదాయం రెట్టింపు అవ్వడంతోపాటు వారు ఉన్నతంగా జీవిస్తారని ఆశీర్వదించారు.

## ఆపరేషన్ కగార్ ఆపకుంటే

# నిన్ను లేపేస్తాం

### బీజేపీ ఎంపీ రఘునందన్ రావుకి మరోసారి బెదిరింపు కాల్

### దమ్ముంటే కాపాడుకోవాలంటూ హెచ్చరిక



**హైదరాబాద్, జూన్29 (క్విక్ టుడే న్యూస్):**
మెదక్ లోక్‌సభ బీజేపీ ఎంపీ మాధవనేని రఘునందన్ రావుకు మరోసారి బెదిరింపు కాల్ వచ్చింది. మరికాసేపట్లో నిన్ను లేపేస్తాం అని బీజేపీ ఎంపీ రఘునందన్ రావుకు బెదిరింపు కాల్స్ రావడం కలకలం రేపుతోంది. ఆపరేషన్ కగార్ ఆపాలని డిమాండ్ చేయడంతో పాటు తమ టీంలు ప్రస్తుతం హైదరాబాద్ లో ఉన్నాయని కాల్ చేసి హెచ్చరించారు. దమ్ముంటే కాపాడుకో అని బీజేపీ ఎంపీ రఘునందన్ రావుకు రెండు నంబర్ల నుంచి ఫోన్ కాల్స్ వచ్చాయి. ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. మెదక్ ఎంపీకి ఆరు రోజుల కిందట (జూన్ 23న) మధ్యాహ్నం బెదిరింపు కాల్ రావడం తెలిసిందే. మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టులం కాల్ చేస్తున్నామని చెప్పాడు. సాయంత్రంలోగా నిన్ను చంపేస్తాం, దమ్ముంటే ప్రాణాలు కాపాడుకో అని రఘునందన్ రావును హెచ్చరించారు. మేడ్చల్ జిల్లాలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో రఘునందన్ రావు పీఏ నెంబర్ కు కాల్ వచ్చింది. ఆపరేషన్ కగార్ పేరుతో మావో యిస్టులను చంపేయడం తక్షణం ఆపాలని మావోయిస్టు డిమాండ్ చేశారు. కేంద్రం సైతం మావోయిస్టులను వరుస ఎన్ కౌంటర్లు చేయడం, ఆపై చర్చలకు లేఖలు రావడం తెలిసిందే. కానీ 2026 మార్చి నాటికి మావోయిస్టు రహిత భారత్ తమ లక్ష్యమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెబుతున్నారు. ఛత్తీస్ గఢ్ లోని అడవులను జల్లెడపట్టి పలు ప్రాంతాలను సాయుధ బలగాలు స్వాధీనం చేసుకుంటున్న విషయం తెలిసిందే.

# విదేశాల్లోనూ తెలంగాణ జాగృతి శాఖలు

### అధ్యక్షులను నియమించిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, జూన్29 (క్విక్ టుడే న్యూస్):**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతిని మరింత విస్తృతం చేస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పలు దేశాల తెలంగాణ జాగృతి శాఖలకు నూతన అధ్యక్షులను ఆదివారం ప్రకటించారు. బాధ్యతలు అప్పగించిన వారు తెలంగాణ అభ్యున్నతికి, ఆయా దేశాలలో ఉన్న తెలంగాణ వాసుల సంక్షేమానికి కృషి చేయాలని ఆమె సూచించారు. అలాగే మహారాష్ట్ర శాఖ అధ్యక్షులుగా శ్రీనివాస్ సుల్గేను ఎమ్మెల్సీ కవిత నియమించారు. తాజా నియామకాలన్నీ వెంటనే అమల్లోకి వస్తాయని, త్వరలోనే ఆయా దేశాల్లో పూర్తి స్థాయి కమిటీలను ప్రకటిస్తామని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి రంగు నవీన్ ఆచారి ఓ ప్రకటనలో తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలవారికి చేరువ కావడానికి తెలంగాణ జాగృతి ప్రయత్నాలు ముమ్మరం చేస్తూనే విదేశాల్లోనూ తమ శాఖలను పటిష్టం చేసే పనిలో కవిత బిజీగా ఉన్నారు. పలు దేశాలలోని శాఖలతో ప్రవాస తెలంగాణ వాసుల సంక్షేమానికి, సాంస్కృతిక వికాసానికి తెలంగాణ జాగృతి కృషి చేస్తోందని పేర్కొన్నారు.

# పూరీ జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి

### తొక్కిసలాటలో ముగ్గురు భక్తుల మృతి



**భువనేశ్వర్, జూన్29:**
ఒడిశాలోని పూరీ జగన్నాథ రథాయాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. ఆదివారం తెల్లవారుజామున జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు మృతి చెందారు. శ్రీగండిచ ఆలయం వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ దుర్ఘటనలో పలువురు గాయపడినట్టు తెలుస్తోంది. జగన్నాథుడు, బలభద్రుడు, దేవి శుభద్ర విగ్రహాలతో కూడిన మూడు రథాలు జగన్నాథ ఆలయం నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో విహరిస్తున్నాయి. శ్రీ గుండిచా ఆలయం సమీపంలో యాత్ర పునః ప్రారంభమైన సమయంలో ఈ దుర్ఘటన చోటుచే సుకుంది. జనం విపరీతంగా దూసుకురావడంతో తొక్కిసలాట జరిగింది. తెల్లవారుజామున 4.30 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగింది. గుండిచా ఆలయం వద్ద ఉన్న పవిత్ర రథాలను దర్శించుకోవడానికి భారీ సంఖ్యలో జనం గుమిగూడారు. రథాలు సమీపిస్తున్న కొద్దీ జనసమూహం మరింతగా పెరిగింది. ఈ క్రమంలో కొందరు కిందపడిపోయారు. ఈ దుర్ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. ఇందులో ప్రభాతి దాస్, బసంతి సాహు ఇద్దరు మహిళలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 70 ఏళ్ల ప్రేమకాంత్ మొహంతి కూడా చనిపోయినట్లు నిర్ధారించారు. ఈ ముగ్గురూ ఒడిశాలోని ఖుర్దా జిల్లాకు చెందినవారిగా గుర్తించారు. ఘటనా స్థలంలో జనసమూహాన్ని నియంత్రించడానికి పోలీసుల ప్రత్యేక ఏర్పాటు చేసినప్పటికీ దుర్ఘటన జరిగిపోయిందని స్థానికులు చెబుతున్నారు. ఈఘటనలో 20 మందికిపైగా గాయపడగా, వారిని స్థానికంగా చికిత్స అందిస్తున్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత

# స్వామి ప్రదీప్తానందపై దుమారం

### తనపై పలుమార్లు అత్యాచారం చేశాడని ఓ మహిళ ఫిర్యాదు



**కోల్‌కతా, జూన్28:**
పద్మ శ్రీ అవార్డు గ్రహీత స్వామి ప్రదీప్తానందపై పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఓ మహిళ సంచలన ఆరోపణలు చేసింది. కార్తీక్ మహారాజ్ గా ప్రసిద్ధి చెందిన స్వామి ప్రదీప్తానంద తనపై పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపించింది. తనకు పాఠశాలలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి 2013 నుంచి పలుమార్లు తనపై కార్తీక్ మహారాజ్ అత్యాచారం చేశాడని వెల్లడిరచింది. ఈ ఏడాది కేంద్రం బహూకరించిన పద్మశ్రీ అవార్డు గ్రహీతలలో మహారాజ్ ఒకరు. ఆయనపై ఇలాంటి ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. పశ్చిమబెంగాల్ లోని ముర్షిదాబాద్ జిల్లాలోని భారత్ సేవాశ్రమ్ సంఘ బెల్డంగా యూనిట్ బాధ్యతలను కార్తీక్ మహారాజ్ నిర్వర్తిస్తున్నారు. ఆయనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆశ్రమంలోని పాఠశాలల్లో ఒకటైన చాణక్ ఆదివాసీ అబాసిక్ బాలికా విద్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తానని మహారాజ్ హామీ ఇచ్చారని, 2013 జనవరిలో తనకు పాఠశాల హాస్టల్‌లో వసతి కూడా కల్పించారని పేర్కొంది.